వైభవంగా లక్ష్మీనరసింహుడి తిరుకల్యాణోత్సవం

యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 9: యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామివారి ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్ల నిత్య తిరుకల్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. సోమవారం ఉదయం మొదటి ప్రాకార మండపంలో సుదర్శన నారసింహ హోమం జరిపిన అర్చకులు ఉత్సవమూర్తులను మనోహరంగా అలంకరించి గజవాహనంపై కల్యాణోత్సవసేవను జరిపారు. కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లకు కల్యాణతంతును చేపట్టారు. శ్రీలక్ష్మీసమేతుడైన నారసింహుడిని ఆరాధిస్తూ సుమారు గంటన్నరకు పైగా నిత్య తిరుకల్యాణ తంతును జరిపారు. తెల్లవారు జామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వయంభూ ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం చేపట్టారు. శ్రీ స్వామివారికి తులసి సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, శ్రీఆంజనేయ స్వామి వారికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శనభాగ్యం కల్పించారు. ప్రధానాలయ ముఖమండపంలో శ్రీవారికి ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు దఫాలుగా భక్తులకు సువర్ణపుష్పార్చన జరిపించారు. బంగారు పుష్పాలతో దేవేరులకు అర్చన చేశారు. సాయంత్రం వేళలో శ్రీస్వామివారికి వెండిమొక్కు జోడుసేవ, దర్బార్‌సేవ అత్యంత వైభవంగా చేపట్టారు. రాత్రివేళలో శ్రీస్వామివారి తిరువరాధన చేపట్టి, స్వామివారికి తులసి సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయ స్వామివారికి సహస్రనామార్చన జరిపారు. పాతగుట్ట స్వామివారికి నిత్యారాధనలు అత్యంత వైభవంగా చేపట్టారు. అనుబంధ రామలింగేశ్వరస్వామి ప్రధానాలయంలో పరమశివుడు, స్పటికలింగేశ్వరుడికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం అత్యంత వైభవంగా సాగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. సుమారు 8 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలను కలుపుకుని స్వామివారి ఖజానాకు రూ. 13,85,278 ఆదాయం సమకూరిందని ఆలయ అనువంశికధర్మకర్త బి. నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

స్పటిక లింగేశ్వరుడికి రుద్రాభిషేకం నిర్వహిస్తున్న పురోహితుడు

స్వామివారిని దర్శించుకున్న భువనగిరి ఎమ్మెల్యే..

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామివారిని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. సోమవారం యాదగిరికొండకు చేరుకున్న ఆయనకు ఆలయ అర్చకులు సంప్రదాయ స్వాగతం పలికారు. దర్శనానంతరం ఆశీర్వాద మండపంలో వారికి వేదపండితులు, అర్చకులు వేదాశీర్వచనం చేయగా ఆలయ ఈఓ భాస్కర్‌రావు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

ఘనంగా కాళోజీ నారాయణ జయంతి

ఆలేరురూరల్, సెప్టెంబర్9 : ప్రజా కవి కాళోజీ నారాయణ జయంతిని సోమవారం జిల్లా వ్యాప్తంగానిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని మండలాల్లో అధి కారులు కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఆలేరు మండల వ్యాప్తంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కొలనుపాక మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి, నాయకులు మామిడాల అంజయ్య, మిట్టపల్లి వీరస్వామిగౌడ్, కంతి మహేందర్, రచ్చరాం నర్సయ్య న్నారు.

● బొమ్మల రామారం : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్, ఎంపీఓ మాలిని, ఏఈ చక్రధర్, జ్ఞానప్రకాశ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

● ఆలేరు టౌన్ : ఆలేరు మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ వస్పరి శంకరయ్య,కమిషనర్ లక్ష్మి కాళోజి చిత్రపటానికి నివాళుర్పించారు. కార్యక్రమంలో మేనేజర్ శారద, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

● మోత్కూరు: తెలంగాణ అస్థిత్వంపై ఆంధ్రోళ్ల పెత్తనంపై నిరంతరం పోరాడిన కాళోజి చిరస్మరణీయుడని రాష్ట్ర గ్రంథాలయ వేదిక ప్రధాన కార్యదర్శి కోమటి మత్స్యగిరి అన్నారు. స్థానిక గ్రంథాలయంలో కాళోజీ నారాయణరావు చిత్ర పటానికి పూల మాలతో నివాళులర్పించారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీకాంత్ కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రజా భారతి ఆధ్వర్యంలో వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమాల్లో దేవినేని అరవిందరాయుడు, గమిడెల్లి వెంకన్న, మనోహరాచారి, వారాల యాదగిరి, మనోహర్, మహేందర్, మర్రి జయశ్రీ,ఉప్పలయ్య, రాంప్రసాద్, అనిల్ చేపూరి పాల్గొన్నారు.

● రామన్నపేట : మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలంగాణ సాహిత్యాన్ని ప్రపంచానికి చాటిన ఆదర్శపాయుడు కాళోజీ అని కొనియాడారు. తెలంగాణలోని ఎంతోమంది కవులకు స్ఫూర్తి నిచ్చిన దార్శనికుడు కాళోజీ నారాయణరావు అని చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రాహత్ ఖానం, అధ్యాపకులు కృష్ణ కౌండిన్య, వెంకటేశ్వరరావు, నీలిమ, సునీత, జేసీ బాబు, అనిత, రత్న మంజుల పాల్గొన్నారు.

ఆలేరు రూరల్: కొలనుపాకలో కాళోజీ నారాయణ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు, నాయకులు

ఆలేరు టౌన్ : మున్సిపల్ కార్యాలయంలో కాళోజీ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, సిబ్బంది

ఆత్మకూరు(ఎం): ఎంపీడీఓ కార్యాలయంలో కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉద్యోగులు, సిబ్బంది

బొమ్మలరామారం : కాళోజి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్, సిబ్బంది

మోత్కూరు : గ్రంథాలయంలో కాళోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కోమటి మత్స్యగిరి

రామన్నపేట : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కాళోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

భూ నిర్వాసితులకు తగిన న్యాయం చేస్తా

ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి వినతిపత్రం సమర్పిస్తున్న భూ నిర్వాసితులు

● ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్, సెప్టెంబర్ 9 : రీజినల్ రింగ్ రోడ్డు భూ నిర్వాసితులకు తగిన న్యాయం చేస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఉత్తర భాగంలో భూములు కోల్పోతున్న చౌటుప్పల్, లింగారెడ్డిగూడెం, మందోళ్లగూడెం, కుంట్లగూడెం, నేలపట్ల తదితర గ్రామాల నిర్వాసితులు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి తమ సమస్యను పరిష్కరించాలని సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రస్తుత బహిరంగ మార్కెట్ ప్రకారం తమకు నష్టపరిహారం ఇప్పించాలని ఆయనను వినతిలో కోరారు. ప్రభుత్వం ఇచ్చే పరిహారం దేనికి సరిపోదని పేర్కొన్నారు. స్పందించిన ఆయన జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి భూనిర్వాసితుల నష్టపోకుండా వాస్తవ పరిస్థితిని అధ్యయనం చేసి ప్రభుత్వానికి పంపించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. రైతుల కోసం ఎంత దూరమైనా వెళ్లడానికి వెనుకాడనని చెప్పారు. ఆయనను కలిసిన వారిలో వివిధ గ్రామాల భూనిర్వాసితులు ఉన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

● కలెక్టర్ హనుమంత్ కె.జెండగే

దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ హనుమంత్ కె.జెండగే

భువనగిరి కలెక్టరేట్, సెప్టెంబర్ 9 : ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ హనుమంత్ కె.జెండగే జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఆయన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. 51 అర్జీలు రాగా రెవెన్యూ శాఖ 35, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ 3, ఎంప్లాయిమెంట్ 2, అటవీ శాఖ 2, పంచాయతీరాజ్ 2, రోడ్లు భవనాలు, నీటిపారుదల, పోలీస్, గృహ నిర్మాణ, లీడ్ బ్యాంక్, జడ్పీ, ఎక్సైజ్ శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి.

ప్రజావాణిలో అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, జడ్పీ సీఈఓ శోభారాణి, ఏఓ జగన్మోహన్ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు చాకలి ఐలమ్మ వర్ధంతి

వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్నట్లు కలెక్టర్ హనుమంత్ కె.జెండగే సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి బీసీ కుల సంఘం నాయకులు, ప్రజలు, అధికారులు హాజరు కావాలని కోరారు.

ఆత్మకూరు(ఎం): ఎల్లయ్య కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆర్థికసాయం

ఆత్మకూరు(ఎం),సెప్టెంబర్ 9 : మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన దుంప ఎల్లయ్య, ఉప్పలపహాడ్‌లో గుమిడెల్లి రజనీకాంత్ మృతి చెందాడు. మృతుల కుటుంబాలకు సోమవారం కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ అయిన కొప్పుల హరిదీప్‌రెడ్డి పంపించిన రూ.15వేలను స్థానిక బీఆర్ఎస్ నాయకులు మృతుల కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ యాస కవిత, నాయకులు భిక్షపతి, అరుణ, వెంకన్న, రాంబాబు, నాగరాజు ఉన్నారు.

రేణుకా ఎల్లమ్మ ఆలయ హుండీ లెక్కింపు

వలిగొండ, సెప్టెంబర్ 9 : మండల కేంద్రంలోని శ్రీ రేణుకాఎల్లమ్మ ఆలయ హుండీని సోమవారం లెక్కించారు. 4 నెలలకు గాను రూ. 60 వేల ఆదాయంతో పాటు భక్తులు సమర్పించిన కానుకలు లభించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ బోళ్ల రాంచంద్రం తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కంకల కిష్టయ్య, బత్తిని సహదేవ్, ఎమ్మె మల్లేశం, పబ్బు స్వామి, కాసుల వెంకన్న, బత్తిని సైదులుపాల్గొన్నారు.

సమాజ సేవకులకు సన్మానం

నాగరాజుకు ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే మురాగోపాల్

బీబీనగర్, సెప్టెంబర్ 9 : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సమాజ సేవకులకు సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీవీహెచ్ఎస్ఎస్ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు కనకబోయిన నాగరాజు చేసిన సమాజ సేవను గుర్తించి సోషల్ సర్వీసెస్ అవార్డుతో సత్కరించి ప్రశాంసా పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో టీవీహెచ్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్ గుత్తికొండ, బండ జగన్, పొన్నం ప్రసాద్, సమాజ సేవకులు పాల్గొన్నారు.

ఆలేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా చైతన్య

చైతన్యమహేందర్‌రెడ్డి

మాదార్‌గౌడ్

ఆలేరురూరల్, సెప్టెంబర్ 9 : ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌తో పాటు డైరెక్టర్లను నియమిస్తూ మార్కెటింగ్ కార్యదర్శి రఘునందన్‌రావు సోమవారం ఉత్తర్వులు జారిచేశారు. చైర్‌పర్సన్‌గా తుర్కపల్లి మండలం తిరుమలాపురం గ్రామానికి చెందిన అయినాల చైతన్యామహేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా మోటకొండూర్ మండలం కాటపల్లి గ్రామానికి చెందిన పచ్చిమట్ల మాదార్‌గౌడ్, డైరెక్టర్లుగా తండా పాండు, ఎగ్గిడి యాదగిరి, చిలుకు కిష్టయ్య, సిలివేరు బాలురాజ్, మాడోతు విఠల్‌నాయక్, ఎండీ నసిరుద్దీన్, ధీరావత్ పట్టునాయక్, పుచ్చల జహంగీర్, శివరాత్రి దానయ్య, మోతె మైసయ్య, సముద్రాల సత్యనారాయణతో పాటు ఆలేరు పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేశంగౌడ్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎ.సబిత, ఆలేరు ఏడీఏ పద్మావతి, గుండ్లగూడెం ప్రత్యేకాధికారి స్వరాజ్యం డైరెక్టర్లుగా నియమితులయ్యారు.

కొలనుపాకలో వీధి లైట్లకు మరమ్మతు చేపట్టాలి

● మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి

కొలనుపాకలో మాట్లాడుతున్న మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి

ఆలేరురూరల్, సెప్టెంబర్ 9 : గ్రామంలో వీధి లైట్లు వెలుగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కొలనుపాక మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి అన్నారు. గ్రామంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వారం నుంచి కొలనుపాక గ్రామంలో వీధిలైట్లు వెలగక గ్రామంలో చీకటి అలుముకుందన్నారు. నిధులు మంజూరు కాక పోవడంతో గ్రామంలో పనులు ముందుకు సాగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య, నాయకులు కాయితి శేఖర్, సంగు కిరణ్, అమ్మగారి క్రాంతి తదితరులున్నారు.

దివీస్ కంపెనీ కాలుష్యం నుంచి కాపాడాలని ధర్నా

కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఆరెగూడెం గ్రామస్తులు

భువనగిరి కలెక్టరేట్, సెప్టెంబర్ 9 : చౌటుప్పల్ లోని దివీస్ కంపెనీ నుంచి వెలువడే విషవాయువు, వ్యర్థ రసాయనాల నుంచి కాపాడాలని మండలంలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన రైతులు, ప్రజలు రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటి రెడ్డి చంద్రారెడ్డి మాట్లాడుతూ దివీస్ కంపెనీ యాజమాన్యం కంపెనీ ఆవరణలో వందల ఫీట్ల లోతులో బోర్లు వేసి కంపెనీ వ్యర్థ రసాయనాలను భూమిలోకి పంపడంతో గ్రామంలో భూగర్భ జలాలు కలుషితం అయ్యాయని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న కంపెనీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై ఎమ్మెల్యే, జిల్లా మంత్రులు స్పందించి గ్రామస్తులకు న్యాయం చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ హనుమంతు కె. జెండగేకు సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఇప్పించాలని, క్షేత్రస్థాయిలో గ్రామానికి వచ్చి కలెక్టర్ పరిశీలించాలని కోరగా క్షేత్రస్థాయిలో పరిశీలనకు వచ్చి రైతులకు న్యాయం చేస్తామ ని హామీ ఇచ్చారన్నారు. మంగ నరసింహులు, చీరిక సంజీవరెడ్డి, అలివేలు, గంగదేవి సైదులు, బబ్బురి పోశెట్టి, మాయ కృష్ణ, కిష్టయ్య, మచ్చ భాస్కర్, మధుకృష్ణ, పాల్గొన్నారు.

అగ్గి తెగులు నివారణపై రైతులకు అవగాహన

మోటకొండూర్, సెప్టెంబర్ 9 : గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో రైతులకు పంటలో వచ్చే అగ్గి తెగల లక్షణాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు బిందు, సాయి స్పందన, హర్షిత, శివాని ఉన్నారు.

ద్విచక్రవాహనం ఢీకొని మహిళ మృతి

భువనగిరి కలెక్టరేట్, సెప్టెంబర్ 9 : ద్విచక్ర వాహనం ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన భువనగిరి మండలంలో సోమవారం జరిగింది. వివరాల ప్రకారం మండలంలోని మన్నెవారిపంపు గ్రామానికి చెందిన గంగదేవి గోపమ్మ(62) పని నిమిత్తం భువనగిరికి వెళ్లేందుకు మన్నెవారిపంపు గ్రామ బస్ స్టేజి వద్దకు వచ్చింది. ఈ క్రమంలో రోడ్డు అవతలికి దాటుతుండగా తుర్కపల్లి వైపు నుంచి భువనగిరికి వెళ్తున్న ద్విచక్ర వాహనం గోపమ్మను ఢీకొట్టింది. దాంతో ఆమె తలకు బలమైన గాయమై తీవ్ర రక్తస్రావం జరిగింది. వెంటనే స్థానికులు ఏరియా దవాఖాన తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. గోప్పమ్మ కుమారుడు గంగదేవి వెంకటేశ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ సంతోష్ కుమార్ చెప్పారు.

ఈదురుగాలులకు విరిగిన చెట్లు

ఆత్మకూరు(ఎం) కప్రాయపల్లి ప్రధానరోడ్డుపై విరిగిన చెట్లను తొలగిస్తున్న గ్రామస్తులు

ఆత్మకూరు(ఎం),సెప్టెంబర్ 9: మండలంలోని కప్రాయపల్లిలో ఆదివారం రాత్రి భారీగా వీచిన ఈదురుగాలులకు ప్రధానరోడ్డుకు అడ్డంగా చెట్లు విరిగిపడ్డాయి. దాంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో సోమవారం గ్రామానికి చెందిన గోపాల్‌రెడ్డితో పాటు గ్రామస్తుల సహకారంతో రోడ్డుకు అడ్డుగా విరిగిన చెట్లను తీసేసి సమస్యను పరిష్కరించారు.

బీసీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన పృథ్వీరాజ్



బీసీ కమిషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న పృథ్వీరాజ్

రామన్నపేట, సెప్టెంబర్ 9: బీసీ కమిషన్ చైర్మన్‌గా సోమవారం బాధ్యతలు స్వీకరించిన గోపిశెట్టి నిరంజన్‌ను, బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాశ్‌ను పీసీసీ మాజీ కార్యదర్శి గోదాసు పృథ్వీరాజ్, మాజీ ఎంపీటీసీ ఎండీ రేహాన్ సోమవారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

గురుకుల విద్యార్థినులకు వైద్య పరీక్షలు

చౌటుప్పల్, సెప్టెంబర్ 9 : స్థానిక బాలికల గురుకుల పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ సిహెచ్. కాటం రాజు పరీక్షలు నిర్వహించి విద్యార్థినులకు మందులు పంపిణీ చేశారు. ఆనంతరం వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆయన వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సరోజ, వైద్యసిబ్బంది పద్మ, పారిజాత, శ్రీనివాస్, శశికళ, మంగ పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి

గ్రామాల అభివృద్ధికోసం కృషి చేస్తా

● ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

తిమ్మాపూర్ గ్రామానికి బస్సును ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

బొమ్మలరామారం, సెప్టెంబర్ 9 : నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని తిమ్మాపూరం నుంచి మేడ్చల్ రంగారెడ్డి జిల్లాలోని కీసర వరకు కొత్త బస్సు సర్వీసును సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తుల ఇచ్చిన మాట ప్రకారం రవాణా సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. అనంతరం విద్యార్థులకు బస్‌పాస్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ధీరావత్ శ్రీహరి నాయక్,రామిడి రాంరెడ్డి, పట్టాభి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విష జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● ఎన్‌సీడీ వైద్యాధికారి సుమన్‌కల్యాణ్

వలిగొండ : జంగాల కాలనీలో పరిసరాలను పరిశుభ్రం చేయిస్తున్న డాక్టర్ సుమన్ కల్యాణ్

వలిగొండ, సెప్టెంబర్ 9 : విష జ్వరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్(నాన్ కమ్యూనికముల్ డిసీజ్ ప్రోగ్రాం అధికారి) డాక్టర్ సుమన్‌కల్యాణ్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం వ్యవసాయ మార్కెట్ ఎదురుగా ఉన్న జంగాలకాలనీలో వైద్య ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ సిబ్బందితో కలిసి పారిశుధ్య పనులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే విష జ్వరాలకు దూరమవుతాయని, జనావాసాల్లో, ఇంటి పరిసరాల్లో మురుగు నీరు నిల్వకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వైద్యారోగ్య సిబ్బంది శౌరి, వెంకటేశ్వర్లు, బాబు, ఆశ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరగా పూర్తి చేయాలి

● గుండాల మండల ప్రత్యేకాధికారి సామ్యూల్

విద్యార్థులతో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి సామ్యూల్

గుండాల, సెప్టెంబర్ 9: అమ్మ ఆదర్శ పాఠశాల పనులను త్వరగా పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి కొంగర సామ్యుల్ అన్నారు. సోమవారం ఆయన మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలని, పరిశుభ్రత పాటించాలని అన్నారు. సామ్యూల్ గతంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్లానింగ్ ఆఫీసర్‌గా పనిచేసి బదిలీపై యాదాద్రి-భువనగిరి జిల్లా ప్లానింగ్ ఆఫీసర్‌గా ఇటీవల బాధ్యతలు తీసుకున్నారు. గతంలో పనిచేసిన వెంకటేశ్వర్లు నల్లగొండ జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఆయన వెంట వెంట మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రావు, ఎస్ఓ విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

మైక్ సెట్ అందజేత

మోత్కూరు : బుజిలాపురంలో మైక్ సెట్‌ను అందజేస్తున్న దాత భిక్షం

మోత్కూరు, సెప్టెంబర్ 9: మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కమిటీ సభ్యుడు, దాత కోక భిక్షం గ్రామానికి చెందిన యంగ్ స్టార్ యూత్ క్లబ్‌కు రూ.40 వేల విలువైన మైక్ సెట్ సోమవారం అందజేశారు. అలాగే స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు విశ్రాంత ఉపాధ్యాయులు అవిశెట్టి అవిలిమల్లు రూ.5వేల విలువైన ఐదు దుప్పట్లు అందించారు. కార్యక్రమాల్లో పాఠశాల హెచ్ఎం రాజిరెడ్డి, సంతోష్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సత్యంగౌడ్, నాగార్జున్ రెడ్డి, మాజీ సర్పంచ్ చేత రాజీ అంజయ్య పాల్గొన్నారు.